
Basava Appa Rao

హరనాథ్ పరిస్థితి: తాజా వార్తలు: "సుడిగుండాలు"

మే '68 12 పేజీలు 25 పైసలు

కాగడా

సంపుటి 3 12 th Year of Publication (New Series) సంచిక 12



శ్రీ పేకేటి కృషి జయంతి ప్రతిభ పరస్పరం జతపడి ఆకాశోన్నతంగా పెరిగారు. ఆయన దర్శకత్వంలో తయారౌతున్న "చుట్టరికాలు"లో జయంతి.

అడ్రస్ మార్పు

కాగడా కార్యాలయం నెం 9. చిన్నయ్యపిళ్ళె స్ట్రీట్ మద్రాసు 17 కు మార్చబడినది. పాఠకులు ఏజెంట్లు గమనించగలరు. బాకీలతో సహా ఏజెంట్లు వెంటనే పైకం పంపాలి.

మే॥ ఎడిటర్, కాగడా.

"పద్మశ్రీ బిరుదుకాదు"


"పద్మశ్రీలు గౌరవ సూచకాలైన ఎవార్డులు తప్పితే బిరుదులు కావు. పద్మశ్రీ అనే గౌరవాన్ని పేరుకు ముందు తగుల్చుకొని వ్యవహరించరాదు ఆయా గౌరవాల్ని పొందిన వ్యక్తులు." అని పార్లమెంటులో ప్రకటించారు ఏప్రిల్ 30 వ తేదీన దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్.

అయితే యింతవరకూ జరుగుతున్న యీ పొరబాట్లకు కారణం కేవలం సన్మానితులే కారనీ సమాచార శాఖ కూడా యీ పొరబాటుకు కారణమైందనీ వివరిస్తూ "తప్పు దిద్దుకోవలసింది"గా ప్రభుత్వం సమాచార శాఖకు తెలిపిందట. కాగా పద్మశ్రీ ఒక బిరుదు కాదనీ - దాన్ని పేర్లకు ముందు వాడుకోరాదనీ-అది ఒక ఎవార్డు మాత్రమేననీ ప్రభుత్వం వెల్లడించిన సారాంశం, ఇకనుంచి యిలాటి ఎవార్డు లివ్వడాన్ని రద్దు చేసెయ్యటం ఉచితం అంటూ వచ్చిన ప్రతిపాదనను పార్లమెంటులో శ్రీ చవాన్ త్రోసిపుచ్చారు.


"అన్‌స్క్రుపులస్ ప్రొడ్యూసర్స్"

"నిరక్షరాస్యులు ఎక్కువగాగల యీ దేశంలో ఆ పరిస్థితిని ఆధారంగా చేసుకుని అనేకమంది 'అన్‌స్క్రుపులస్ ప్రొడ్యూసర్స్' చిత్రాలు తీసి డబ్బు చేసుకుంటున్నారు. ప్రజల్లో వుండే అవిద్యనూ బలహీనతల్నీ ఆధారంగా వాళ్ళ రెచ్చగొట్టి లాభాలు ఆర్జించడం పెరిగిపోయింది నేడు. ఈ పరిస్థితిలో మనం ఏం చెయ్యాలి అన్నదే యిప్పుడు మన ప్రశ్న" అంటూ ప్రశ్నించారు తమ తొలి మీటింగు

తరువాయి 12 వ పేజీలో



వివాహానంతరం దంపతులు గిరిజ, సన్యాసిరాజులకు జర్నలిస్టులు కాగడా కార్యాలయంలో విందు జరిపినప్పుడు తీసిన ఫొటో.



సహృదయుడూ స్నేహశీలుడూ శ్రీ ఎన్. టి. రామారావు స్వయంగా వెళ్ళి నవదంపతులకు స్నేహపూర్వకాశీర్వాదాలు అందించినప్పటి ఫొటో.

వివాహంతో వెండితెరకు శ్రీమతి గిరిజ గుడ్ బై!

తెలుగు తెరకు వచ్చినది మొదలు నేడు వివాహం చేసుకుని తెరనుండి నిష్క్రమించేవరకూ ఎన్నడూ ఏ విధంగానూ ఎవర్నీ నొప్పించడం యెరగని వినయ సౌజన్య నిత్యనూతన మందహాసమూర్తి శ్రీమతి గిరిజ. పరిశ్రమపట్ల ధర్మాలూ బాధ్యతలూ గలిగి_కలసి మెలసి ప్రవర్తించడంలో కళాకారులకు ఒక ఆదర్శమూర్తి గిరిజ ఇది అతిశయోక్తి కాదు. అనేకానేక వజ్రోత్సవ, రజతోత్సవ, శతదినోత్సవ చిత్రాలలో అనుపమాన ప్రజ్ఞ చూపి అఖండంగా వెలిగిన యీ ఆదర్శ తార—యువకుడూ ఫిలిం పారిశ్రామికుడూ మేధాసంపన్నుడూ అయిన శ్రీ సి. ఎస్. రాజును వివాహం చేసుకుని వెండితెరనుంచి నిష్క్రమించిందని—అనేకానేకమంది పాఠకుల లేఖలకు సమాధానంగా యిక్కడ చెప్పవలసివచ్చినందుకు చింతించవలసివున్నా—మరో విధంగా అదీ మహదానందకర విషయమే. ఆమె వివాహ సందర్భంగా పద్మశ్రీ ఎన్. టి. ఆర్ వంటి అతిరథ మహారథు లెందరో ఆశీః పరంపర అందించారు. కాగడా కార్యాలయంలో పాత్రికేయులందరూ ప్రత్యేకంగా విందులో పాల్గొని "సుఖజీవితం గడపు" మని శుభాకాంక్ష అందించారు.

అశేష ప్రేక్షకుల—పాఠకుల కోరిక ననుసరించి శ్రీమతి గిరిజ వివాహానంతరం పరిశ్రమనుంచి నిష్క్రమించినదని తెలుపుతూ వారి సంతృప్తికోసమై ఆమె నటించిన చిత్రాల వివరాలు యిక్కడ పొందుపరుస్తున్నాం. గత సంచికలోనే యీ వివరాలు తెలుపవలసివున్నా స్థలాభావంవల్ల కుదరనందున కొంచెం ఆలస్యంగా అందిస్తున్నాము.— ఎడిటర్

గిరిజ నటించిన తెలుగు చిత్రాలు

1. పరమానందయ్యశిష్యులు
2 అదృష్టదీపుడు
3 పాతాళభైరవి*
4. స్త్రీ సాహసం
5. ఆడజన్మ
6. కోడరికం
7 ప్రజాసేవ
8. సంకల్పం
9. వీరకంకణం
10. భలేరాముడు*
11. భలే అమ్మాయిలు
12. ముందడుగు*
13. అలుమగలు
14 పెద్దరికాలు
15. సువర్ణసుందరి
16 కార్తవరాయుని కథ
17. భలేబావ
18. రాజనందిని
19. దొంగలున్నారు జాగ్రత్త
20. వద్దంటే పెళ్ళి
21. ప్రతిజ్ఞ
22. ధర్మదేవత
23. మనోహర*
24. లక్ష్మి
25. నా యిల్లు
26. శెభాష్ రాముడు
27. మంచిమనసుకు మంచిరోజులు*
28. నమ్మినబంటు*
29. కులదైవం
30. మా యింటి మహాలక్ష్మి
31. ధర్మవిజయం
32. జగన్నాథ మహత్యం
33. పెళ్ళికానుక*
34. అప్పుచేసి పప్పుకూడు
35. సమాజం
36 అన్నపూర్ణ*
37. ఉమాసుందరి
38 భట్టివిక్రమార్క*
39. ఇల్లరికం*
40 దైవబలం
41 రేచుక్క పగటిచుక్క
42 సహస్రశిరచ్ఛేద అపూర్వ చింతామణి
43. ఎం. ఎల్. ఎ.
44. అత్తాఒకింటి కోడలే*
45. అన్నదమ్ములు
46. ఋణానుబంధం
47. మామకుతగ్గ అల్లుడు
48. వెలుగు నీడలు*
49. ఇంటికి దీపం ఇల్లాలే
50. భార్యాభర్తలు*
51. కృష్ణప్రేమ
52. ఋష్యశృంగ
53. పెండ్లిపిలుపు
54 శాంతి
55. జగదేకవీరుని కథ*
56. కలిసివుంటే కలదుసుఖం*
57. వాగ్దానం
58. టాక్సీరాముడు
59. సెభాష్ రాముడు
60. ఆరాధన*
61. ఖైదీ కన్నయ్య*
62. టైగర్ రాముడు
63. ఆశాజీవులు
64. కులగోత్రాలు*
65. సిరిసంపదలు*
66. రక్తసంబంధం*
67. ఆత్మబంధువు*
68 ఇరుగుపొరుగు
69. ఎదురీత*
70 సవతికొడుకు
71. లవకుశ*
72. పరువు ప్రతిష్ట
73. ఆప్తమిత్రులు
73. అనురాగం
75 బందిపోటు
76 లక్షాధికారి
77. ఆత్మబలం*
78. గుడిగంటలు
79. కలవారి కోడలు
80. అమరశిల్పి జక్కన్న*
81. మైరావణ
82. దేశద్రోహులు
83. రాముడు భీముడు*
84. సత్యనారాయణ మహాత్యం
85. వారసత్వం
86. సుమంగళి
87. మంగమ్మశపథం*
88. సత్యహరిశ్చంద్ర
89. ప్రమీలార్జునీయం
90. ప్రేమించి చూడు
91. విశాల హృదయాలు
92. సతీ సక్కుబాయి
93. సింహాచల క్షేత్రమహిమ
94. నవరాత్రి*
95 శ్రీ కాకుళాంధ్ర మహావిష్ణు కథ
96. మనసే మందిరం
97. ఆస్తిపరులు*
98 సతీసుమతి
9 . ప్రాణ మిత్రులు
100 భామావిజయం*
101 వసంత సేన
102. రహస్యం
103 ఉమాచండి గౌరీశంకరుల కథ

* ఈ గుర్తుగల వాటిలో సువర్ణసుందరి. ఇల్లరికం, పెళ్ళికానుక, రజతోత్సవ చిత్రాలు, లవకుశ వజ్రోత్సవ చిత్రం. తక్కినవన్నీ శతదినోత్సవ చిత్రాలు.

శ్రీమతి గిరిజ పాతాళభైరవి, స్త్రీ సాగసం, మామియార్, తిరుంబిపార్, ఆశైమగన్ కల్యాణంశైదుకో, మాయ్రన్ పెన్ గళ్, మణిమాలై, ప్రేమపాశం, ఇరుసగోదరిగళ్, కాలం మారిపోచ్చి, మనాళనే మంగయిన్ బాగ్యం, తిరుడర్ గళ్ జాగ్రతై, వనజం, దర్మదేవదై, మనోగర, ఎన్ వీడు, పాట్టాలియన్ శబదం, కూడివాళ్న్దాల్ కోడినన్మై. దైవబలం, సా నే రా జా, రాజసేవై, ఋష్యశృంగర్— మొత్తం 23 తమిళ చిత్రాలలో నటించింది. వీటిలో ప్రేమపాశం, కాలం మారిపోచ్చి చిత్రాలు శతదినోత్సవాలు జరుపుకున్నాయి.

పాతాళభైరవి, మనోహర్, చంద్రసేన—మూడు హిందీ చిత్రాలలో కూడా నటించి మంచిపేరు తెచ్చుకున్నది శ్రీమతి గిరిజ. ఆకాదీబం మళయాళ చిత్రంలోనూ రజతోత్సవం జరుపుకున్న అమరశిల్పి జక్కణాచారి కన్నడ చిత్రంలోనూ శ్రీమతి గిరిజ ప్రేక్షకుల అభినందనలకు పుష్కలంగా పాత్రురాలైంది. •